ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.16.11.2024 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సోషల్ మీడియా శకంలో తమ ప్రభుత్వం సరైన సమాచార ప్రసరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. ప్రధానమంత్రి నైజీరియా, బ్రెజిల్, గయానా దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం ఈరోజు బయలుదేరి వెళ్లనున్నారు.
3. ఝార్ఖండ్ మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల ప్రచారానికి ఇంకా రెండు రోజులే మిగిలి ఉండడంతో వివిధ పార్టీల నాయకులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు.
4. ఉత్తర ప్రదేశ్ లోని ఝాన్సీ లోని ఒక ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది శిశువులు మరణించిన సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు.

------------------------

**PM-SUMMIT**: సోషల్ మీడియా శకంలో తమ ప్రభుత్వం సరైన సమాచార ప్రసరణ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. తప్పుడు సమాచారం సరైన సమాచారం లేని కాలంలో ప్రభుత్వం

కచ్చితంగా తన చేస్తున్న కార్యకలాపాల సరైన సమాచారాన్ని ప్రచారంలోకి తెస్తుందని ఆయన చెప్పారు ఒక ప్రైవేట్ మీడియా సంస్థ నిర్వహించిన నాయకత్వ సదస్సులో మాట్లాడుతూ నరేంద్ర మోడీ తమ ప్రభుత్వం వోట్ బ్యాంకు రాజకీయాలకు దూరమని ప్రజల కోసం ప్రజల ద్వారా ప్రగతి అనే మంత్రం ఆధారంగా పనిచేస్తుందని చెప్పారు మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం విషయంలో ప్రజలు తమ పట్ల విశ్వాసం ఉంచారని ఆయన చెప్పారు ఉగ్రవాదం విషయంలో కూడా కాలం మారిందని ఇప్పుడు ఉగ్రవాదులే భయపడుతున్నారని మోడీ అన్నారు 2014లో కేంద్ర బడ్జెట్ 16 లక్షల కోట్ల రూపాయలు కాగా ఈనాడు అది 48 లక్షల కోట్ల రూపాయలకు పెంచామని మోడీ చెప్పారు పెట్టుబడి వ్యయం 11 లక్షల కోట్ల రూపాయలు దాటిందని కొత్త పాఠశాలలు పరిశోధనా వ్యవస్థలు రైల్వే రంగానికి అదనపు నిధులు కేటాయిస్తున్నామని ప్రధానమంత్రి చెప్పారు వంట గ్యాస్ కనెక్షన్ అనేది అనేక మందికి చిరకాల స్వప్నమని ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ అందించడాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపట్టిందని మోడీ చెప్పారు 2014లో 14 కోట్ల వంటగ్యాస్ కనెక్షన్లు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య 30 కోట్లు దాటిందని ఆయన చెప్పారు దీనివల్ల పారిశుద్ధ్యం పెరగడమే కాక అర్థ వ్యవస్థ మెరుగై అనేక మందికి కొత్త ఉపాధి అవకాశాలు కలిగాయని ప్రధానమంత్రి తెలియజేశారు స్వాతంత్రం అనంతరం మన దేశంలో ప్రభుత్వాలు రిస్క్ తీసుకునేందుకు అవసరమైన శక్తిని నియోగించలేదని గత పది ఏళ్లలో యువజనులు రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని పెంచుకున్నారని ఆయన చెప్పారు మనదేశంలో 1,25 లక్షలకు పైగా రిజిస్టర్

అయిన అంకుర పరిశ్రమలు ఉన్నాయని ఆయన చెప్తూ కనీసం 10 కోట్ల మంది లఖ్పతి దిది లు ఉన్నారని తెలియజేశారు.

**NSD**

----------------------------

**PM- THREE NATION VISIT:** నైజీరియా, బ్రెజిల్, గయానా దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బయలుదేరి వెళ్లనున్నారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు నరేంద్రమోదీ నైజీరియాకు వెళ్తున్నారు. గత 17 ఏళ్లలో భారత ప్రధానమంత్రి ఒక్కరు నైజీరియాలో పర్యటించబోవడం ఇదే తొలిసారి. నైజీరియాలో తన రెండు రోజుల పర్యటన సందర్భంగా, రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడానికి, ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడానికి, మరిన్ని మార్గాలను చర్చించడానికి ప్రధానమంత్రి అగ్ర నాయకత్వంతో చర్చలు జరుపుతారు. నైజీరియాలోని భారతీయ సమాజంతో నరేంద్రమోదీ మాట్లాడతారు. 2007 నుండి పెరుగుతున్న ఆర్థిక, శక్తి, రక్షణ సహకారంతో భారతదేశం, నైజీరియాలు వ్యూహాత్మక భాగస్వాములుగా ఉన్నాయి. నైజీరియాలోని ముఖ్యమైన రంగాలలో 200 కంటే ఎక్కువ భారతీయ కంపెనీలు 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. రెండు దేశాలు బలమైన అభివృద్ధి సహకార భాగస్వామ్యాన్ని కూడా కలిగి వున్నాయి. కాగా, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా నిర్వహించే జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 18న బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరానికి

వెళ్తారు. ఈ సదస్సు సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వివిధ భౌగోళిక సమస్యలపై భారతదేశం వైఖరిని స్పష్టం చేస్తారు. మూడవ, చివరి దశ పర్యనలో, ప్రధానమంత్రి ఈనెల 19 నుండి 21 వరకు గయానాలో అధికారిక పర్యటనను చేపట్టనున్నారు. 1968 తర్వాత భారత ప్రధానమంత్రి ఒకరు గయానా పర్యటనకు వెళ్లబోవడం ఇదే తొలిసారి. గత సంవత్సరం, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన 17వ ప్రవాసీ భారతీయ దివస్‌లో గయానా అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పర్యటనలో, నరేంద్రమోదీ అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీతో చర్చలు జరుపుతారు.

**NSD**

------------------------------------

**REV PM BODOLAND MOHOTSAV**

2020 బోడో శాంతి ఒప్పందం బోడో సమాజానికి ఎంతో మేలు చేసిందని, మరెన్నో శాంతి ఒప్పందాలకు దారులు తెరిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న సాయంత్రం కొత్త ఢిల్లీలో జరిగిన తొలి బోడోలాండ్ మహోత్సవ్‌లో నరేంద్రమోదీ ప్రసంగిస్తూ... శాంతి ఒప్పందాల కారణంగా ఒక్క అస్సాంలోనే 10 వేల మందికి పైగా యువకులు ఆయుధాలు, హింసను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలోకి వచ్చారని అన్నారు. శాంతి ఒప్పందం తర్వాత అస్సాంలోని బోడోలాండ్ అభివృద్ధిలో కొత్త శకాన్ని చూస్తోందని అన్నారు. దాదాపు 50 ఏళ్లుగా హింస, రక్తపాతాన్ని చవిచూసిన బోడోలాండ్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి తాను సంతృప్తి చెందానని ప్రధాన మంత్రి అన్నారు.

**NSD**

---------------------------------

**PM Mera Booth**: ప్రధానమంత్రి ఈరోజు మేరా బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందుగా పార్టీ కార్యకర్తలతో మాట్లాడతారు. అనేకమంది బిజెపి నాయకులు మిత్రపక్షాల నాయకులు కూడా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ 2 ఎన్నికల సభల్లో ప్రియాంక గాంధీ మూడు ర్యాలీలలో ప్రసంగిస్తారు జార్ఖండ్లో ఎన్డీఏ ఇండీ కూటమికి చెందిన ప్రముఖ నాయకులందరూ రాష్ట్రంలో పర్యటించి తమ పార్టీల అభ్యర్థులకు మద్దతు కూడా కట్టేందుకు ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేస్తున్నారు బిజెపి సీనియర్ నాయకుడు కేంద్రమంత్రి అమిత్ షా మూడు చోట్ల ఈరోజు ఎన్నికల సభల్లో మాట్లాడగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రెండు సభల్లో మాట్లాడనున్నారు జార్ఖండ్ ముక్తి మోర్చా సీనియర్ నాయకుడు ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ఈరోజు 6 సభలోను రాష్ట్రీయ జనతా నాయకుడు తేజస్వి యాదవ్ ఒక సభ లోను మాట్లాడతారు ఇదిలా ఉండగా జేఎంఎం ఎమ్మెల్యే దినేష్ మారండి భారతీయ జనతా పార్టీలో చేరారు ఝార్ఖండ్ ముక్తి మోర్చా హేమంత్ సోరేన్ ప్రభుత్వం రాష్ట్రంలో బంగ్లాదేశ్ చొరబాటుదారులను  కాపాడుతుందని ఆయన ఆరోపించారు.

**NSD**

----------------------------------

**FUR REV MAHARASHTRA- CAMPAIGNING:** మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కేంద్రమంత్రి బిజెపి సీనియర్ నాయకుడు నితిన్ గట్కరి సోలాపూర్ లో ఎన్నికల సభల్లో మాట్లాడగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ గడిచిరోలి చంద్రాపూర్ ముంబై పూణేలో ఎన్నికల సభలో పాల్గొంటారు. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మొత్తం 288 నియోజక వర్గాల్లో ఒకే విడత పోలింగ్ 20వ తేదీన జరగనుండగా జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో రెండో విడత పోలింగ్ కూడా అదే రోజున జరుగుతుంది ప్రచారానికి ఇంకా రెండు రోజులు మిగిలి ఉండడంతో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు నవంబర్ 23వ తేదీన రెండు శాసనసభల ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**NSD**

--------------------------------

**UP JHANSI ACCIDENT:** ఉత్తర ప్రదేశ్ లోని ఝాన్సీలో మహారాణి లక్ష్మీబాయి వైద్య కళాశాల ఆసుపత్రిలోని నియో నాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో భారీ అగ్ని ప్రమాదంలో పదిమంది శిశువులు మరణించగా 16 మంది గాయపడ్డారు రాత్రి పది గంటల 45 నిమిషాల సమయంలో ఎన్ఐసీయూలో ఈ మంటలు చెలరేగినట్లు జిల్లా కలెక్టర్ అవినాష్ కుమార్ తెలియజేశారు సహాయ రక్షణ చర్యలను పర్యవేక్షించేందుకు కాన్పూర్ ఎడిజి ఆలోక్సింగ్ ఝాన్సీ చేరుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగిందని ఆయన చెప్పారు ప్రమాదం జరిగిన సమయంలో ఎన్ఐసీయూలో 47 మంది పసిపిల్లలు ఉండగా అనేక

మందిని కాపాడగలిగారని చెప్పారు. ఝాన్సీ అగ్నిప్రమాదంలో పసిపిల్లల మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు ఇటువంటి కష్ట కాలంలో పిల్లల కుటుంబాల పట్ల తన సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయ రక్షణ చర్యలను యుద్ధప్రాతిపదిక చేపట్టవలసిందిగా ఆదేశించారు ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించి ఝాన్సీ డివిషనల్ కమిషనర్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ 12 గంటల్లోపుగా నివేదిక సమర్పించవలసిందిగా ఆదేశించారు.

**NSD**

---------------------------------

**UP BIJNOR ACCIDENT:** ఉత్తరప్రదేశ్ల లోని బిజినూర్ లో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించారు మృతుల్లో ఒకే కుటుంబానికి చెందినవారు ఆరుగురు ఉన్నట్లు తెలుస్తోంది డెహ్రాదూన్ నైనిటాల్ జాతీయ రహదారిపై ధర్మాపూర్ వద్ద ఈ సంఘటన జరిగింది వేగంగా పెడుతున్న కారు ఒక ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని బిజినూర్ జిల్లా ఎస్పీ అభిషేక్ జా ఆకాశవాణికి తెలియజేశారు ఒకే కుటుంబం సభ్యులు ఆటోలో తమ స్వస్థలానికి తిరిగి వస్తుండగా కారు దాన్ని ఢీకొందని ఆయన తెలియజేశారు.

**NSD**

-----------------------------

**DELHI:** ఢిల్లీలో జరిపిన చర్యలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అతి పెద్ద మొత్తంలో కొకెయిన్ స్వాధీనం చేసుకుంది అంతర్జాతీయ మార్కెట్లో ఈ కొకెయిన్ విలువ

దాదాపు 900 కోట్ల రూపాయలు ఉన్నట్లు హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. విదేశాల్లో ఉన్న ఒక ముఠా ఈ మత్తు పదార్థం పంపిణీ జరుపుకున్నట్లు తెలిసిందని మంత్రత్వ శాఖ తెలిపింది. ఎన్సీబీ స్వాధీనం చేసుకున్న ఒక లైన్ లో కొంత భాగాన్ని కొరియర్ లేదా చిన్న కార్గో సేవల ద్వారా ఆస్ట్రేలియా పంపాలని భావించారని ఈ మాదకద్రవ్యాల రవాణాలో ఉన్నవారు హవాలా వ్యాపారులని ఒకరికొకరు తెలియకుండా మారుపేరులతో వారు వ్యాపారం నిర్వహిస్తారని హోమ్ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

-----------------------------

**PM-SUMMIT**: Prime Minister Narendra Modi has emphasised that the government stands firm and resolute in this era of social media, where there is misinformation and disinformation. Addressing the gathering at the Leadership Summit organized by a private media organisation, Mr Modi highlighted that his government stays away from vote-bank politics and is working with the mantra of progress for the people, by the people. He reaffirmed that the government aims to make the country a developed nation, and the people have entrusted it with their confidence. On the issue of terrorism, Mr Modi pointed out that times have changed, and now it is the terrorists who feel unsafe in their own homes. Mr. Modi further underlined that in 2014, the country's Union budget was around 16 lakh crore, and today it stands at 48 lakh crore rupees. He mentioned that the capital expenditure has now exceeded 11 lakh crore rupees, with funds being allocated to new schools, research facilities, and the rail sector. The Prime Minister further mentioned that LPG gas connections were once a distant dream for many, stating that his government prioritized providing gas connections to every household. He added that in 2014, there were 14 crore gas connections, and today there are more than 30 crore. He noted that the initiative has not only improved sanitation but also boosted the

economy and created job opportunities for many people. Mr. Modi also pointed out that the governments after independence did not instill the energy needed for taking risks, but in the last 10 years, the youth have developed strong risk-taking ability. He said that the country now has over 1.25 lakh registered startups, and the youth are eager to make the nation proud. He also mentioned that India today has at least 10 crore lakhpati Didis.

Prime Minister Modi will address the Mera Booth Sabse Mazboot programme today, where he will interact with party workers ahead of the Maharashtra assembly elections. Additionally, several BJP leaders and their allies are scheduled to hold rallies across the state. Congress leader Rahul Gandhi will address two rallies today, while Priyanka Gandhi will lead three rallies. NCP chief Ajit Pawar is going to campaign in Solapur, Pune and Nashik.

In Jharkhand, political heavyweights from both the NDA and I.N.D.I.A blocs are crisscrossing the state to garner support for their party's candidates for the second phase of the assembly elections. Senior BJP leader and Union Minister Amit Shah will address three poll rallies in Dumka, Deoghar, and Dhanwar today. On the other hand, Congress President Mallikarjun Kharge will hold public meetings in Jamtara and Khijri. Senior Jharkhand Mukti Morcha (JMM) leader and Chief Minister Hemant Soren is scheduled to address six rallies across the state. RJD leader Tejashwi Yadav will address gathering at Godda. Film star-turned-politician Mithun Chakraborty will hold rallies in Dumka and Jamtara. In Jharkhand outgoing JMM MLA from Littipara assembly constituency Dinesh Marandi joined BJP. After joining BJP, he said the Hemant Soren led government is protecting Bangladeshi infiltrators in the state. Mr Marandi joined the party in the presence of BJP Election In charge Shivraj Singh Chouhan.

**FUR REV MAHARASHTRA- CAMPAIGNING**

Prime Minister Narendra Modi will address the **Mera Booth Sabse Mazboot** programme today, where he will interact with party workers ahead of the Maharashtra assembly elections. Additionally, several BJP

leaders and their allies are scheduled to hold rallies across the state. Union Minister and Senior BJP leader Nitin Gadkari is going to campaign in Solapur, Pune and Sangli for single-phase assembly elections in Maharashtra. Deputy Chief Minister of Maharashtra and BJP leader Devendra Fadnavis will be campaigning in Gadchiroli, Chandrapur, Mumbai and Pune. Congress leader Rahul Gandhi will address two rallies today, while Priyanka Gandhi will lead three rallies. NCP chief Ajit Pawar is going to campaign in Solapur, Pune and Nasik. On the other hand, NCP(SP) chief Sharad Pawar will be campaigning in Satara and Raigad. NCP(SP) MP Supriya Sule will canvass in favour of MVA candidates in Pune. Shiv Sena (UBT) chief Uddhav Thackeray will be campaigning in Mumbai and Thane. Voting for all 288 constituencies in Maharashtra will also take place on 20th of this month.

In Uttar Pradesh, ten infants died while 16 were injured after a massive fire broke out at the Neonatal Intensive Care Unit (NICU) of Maharani Laxmi Bai Medical College in Jhansi last night. Talking to reporters, District Magistrate Avinash Kumar said, the fire broke out around 10.45 pm in the NICU. ADG Zone Kanpur, Alok Singh, reached Jhansi to supervise the rescue work. He confirmed that the fire was caused by an electrical short circuit. He said, 47 infants were admitted to the NICU ward at the time the fire broke out and several infants have been rescued. Prime Minister Narendra Modi has expressed grief over the tragic loss of innocent lives in the incident. The Prime Minister in a social media post said, his thoughts are with the grieving families during this difficult time. Uttar Pradesh Chief Minister Yogi Adityanath directed the district administration to carry out relief and rescue operations on a war footing. The Chief Minister has sought a report on the incident from Jhansi Divisional commissioner and Deputy Inspector General of Police within 12 hours.

**UP BIJNOR ACCIDENT:** At least seven people including six members of a family killed in a tragic accident at Bijnor in Uttar Pradesh this morning. The incident took place in Dhampur area on Dehradun Nainital National Highway, when a speeding car hit a three wheeler. Abhishek Jha, the SP of Bijnor district told Aakashwani news that six members of a family were coming back from Moradabad to their home town Tibari in a three wheeler,

when the car hit their vehicle. The car driver and one another person were injured and admitted in hospital. Chief Minister Yogi Adityanath has expressed deep sorrow over the incident and asked officials to provide every possible help to the injured.

The Narcotics Control Bureau (NCB) has busted one of the largest hauls of cocaine worth around 900 crore rupees in a major operation in Delhi. The Home Ministry said in a statement, the investigation conducted so far revealed that a group of people based abroad is operating the syndicate. It said, some quantity of the seized contraband was intended to be sent to Australia through courier or small cargo services. The Ministry said, the persons involved in this case are primarily Hawala Operators and anonymous to each other and they use pseudo-names for day-to-day conversations on drug dealing.